# రేడియో గింజలు



## శ్రీ తొయ్యేటి భానుమూర్తి

జన సమూహం కిటకిటలాడుతోంది. యెటుచూసినా మెసలటానికి వీల్లేక చంటిపిల్లలతో తల్లులు సతమతమౌతున్నారు. చెయ్యటానికేమీ తోచక కొందరు యింటిముఖం పడదామా అని ఆలోచిస్తున్నారు. బజారులో ఆ ఒక్క దుకాణం దగ్గరే అంత జనం విరగబడ్డారంటే విశేషం వుండాలిగా. ప్రతివాడు యేమిటి విశేషం అని అడిగేవాడే గాని తెలుసుకుని చెప్పేవాడు లేడు. చెప్పటానికి తీరిక నేది వుంటేగా. పోనీ యే బోర్డేనా వుందా అంటే ఎన్ని గంటలనుంచి పాదరక్షల ఆగ్రహానికి గురవుతోందో, పాపం ఆ రేకుబోర్డు జనంమధ్యనుంచి ఒక పల్లె పడుచు ఒక చంకలో చంటిబిడ్డతో రెండో చేతిలో బుట్టతో రాపిడికి ఓర్చుకుంటూ 'బాబ్బాబు యీ ఒక్క కార్డే చూడండి బాబు! పొద్దిణ్నించీ గంజి నేదు. సంటి పిల్లోడు సంపేత్తున్నాడు నాయనా! పెద్దాళ్ళం యెలాగోలాగా గడుపుకుందుం. పిల్లోణ్నైనా నూడు బాబు,' అంటూ విలపిస్తూంది. ఆ పడుచు స్వతస్సిద్ధంగా వయస్సు చేత మనిషిలా కనబడుతుందేమో గాని తిండిలేక లోతుగా పోయిన కళ్లు బక్కచిక్కిన వళ్లు మాసి చినిగిపోతూన్న వస్త్రం, సంస్కారం లేని జుట్టు ఇవన్నీ కేవలం జీవించలేని స్థితిలో వున్న ఆ స్త్రీ కొందరుచేసే దారుణ పాపాలకి గురైన సమానత్వంలా కనిపిస్తోంది. ఎవరికి కావాలి? అయ్యో! అని విలపించటానికి? అయ్యో! అనిమాత్రం చేసే దేమిటి? ఒకనాడు చేసినా మర్నాడు చేసే దెవరు? జాతి యీ విధంగా కృశించి నశించే పర్యంతం తయారవటానికి కారణం యెవరు? ఎవర్నడిగితే యెవరు చెప్తారు? చివరికి వచ్చే సమాధానం కర్మ అనేనా? కొందరు శరీరాలు పెంచుకుని పూల పాన్పులమీద దొర్లే స్థితిలో యెందుకుంటారు? దాని కిచ్చే సమాధానం పూర్వ పుణ్య సుకృతం. అంతేనా?

ఆ గుంపు ఒక్క తోపుతో చంకలోని పిల్లాడు కేర్‌మన్నాడు. జనం షావుకారు బియ్యం లేవంటున్నా నెట్టుకుపోతున్నారు. షావుకారు జనాన్ని త్రోసుకుంటూ వచ్చి బయటపడ్డాడు. కొందరు లోపలికిపోయి వుత్తబట్టలతో యివతల కొచ్చారు. పాపం ఆ పడుచుమాత్రం తన ధోరణి వదలలేదు. 'బాబు మరో కాసు తీసుకోండి బాబు లేకపోతే చచ్చిపోతాం బాబూ,' అని షావుకార్ని వెంటాడింది. 'పోతేపో యెవర్నుద్ధరిస్తా' వని కసురుకున్నాడు షావుకారు. నాలుగడుగు లేసి ముందుకొచ్చింది. ఎవడో దార్ని పోతూంటే అడిగింది గింజలు దొరుకుతాయా అని. వాడేదో రహస్యంగా చెప్పే సరికి వుత్సాహంతో బయలుదేరింది. సందులు గొందులు దాటి ఒక పూరిపాక చేరింది. చుట్ట కాలుస్తో గల్లాపెట్టి దగ్గర ఓ లంబోదరుడు కూచున్నాడు. ఆదుర్దాగా అడిగింది. 'ఏం బాబూ తిండిగింజలు దొరుకుతాయా?'

'ఆ...ఎన్ని?'

'ఓ కుంచెడు'

'కుంచెడే!...అయినా చూసిస్తాను.'

'ఎంత బాబు?'

'ఆరు రూపాయలు.'

'అమ్మ నాయనో ఆరు రూపాయలే!'

'ఏ మనుకున్నావ్!'

'మాకు పూట కిచ్చారే రూపాయో ఎలా బతకమంటావ్ బాబూ?'

'నన్నేం చెయ్యమంటావ్? ప్రభుత్వం అలా వుంటే.'

'దీనికంతా ప్రభుత్వం ఏంచేస్తుంది బాబమ్మా నీలాటాళ్లు అమ్ముతుంటే.'

'నీ కిష్టముంటే కొను లేకపోతే పో గోలచెయ్యక.'

'అయితే పాతగింజలేనా?'

'కాదు. రడిమేడ్ ఆలిండియావి.'

'ఈటికే అంత డబ్బా! బస్తా ముప్పయి నాలు గమ్ముతూంటే.'

'ముప్పయినాలుగులేదు నలభయినాలుగు లేదు, అయి రేడియోగింజలు ఎళ్లి కొనుక్కో!'

'అయితే ఆ బియ్యం మనూళ్లో వుంటాయా బాబూ?'

'ఓ...యీమధ్యనే పంచాయతీబోర్డాఫీసులో పెట్టారాకొట్టు. కాని రోజూ ఐదు నిమిషాలు తక్కువ ఏడుగంటల కమ్ముతారు సాయంత్రం. చప్పనెళ్లు.'

'అయితే పోతాబాబూ ఏదో పొట్ట నింపుకోటానికి ఏయయితే నేం.' అని పరుగులమీద ఆఫీసుకి చేరింది. కొంతమంది జనం రచ్చబండమీద కూర్చున్నారు. శ్రావ్యంగా సంగీతం పాడుతోంది రేడియో. క్లార్కు తన్మయుడై బుఱ్ఱతిప్పుతున్నాడు. 'బియ్యం యియ్యండి' అన్న స్త్రీకంఠం విని తుళ్లిపడ్డాడు. పల్లెపడుచు

(40-వ పేజీ చూడండి)

# జిగిబిగి

(15-వ పేజీ తరువాయి)

ఖుషీగా వున్నారు. వాళ్ళు...నీకు విని పిస్తూంటాయనుకుంటా ఆవిడ అంకెలు. !

ఆమ్లెట్ కత్తితో కోసి ఫోర్కుతో గుచ్చి వొక ముక్క యెత్తి నోట్లో పెట్టు కుంటూ నావేపు ఓరగా చూసి, ముసిముసి నవ్వుతో అన్నాడు, 'వాడి ఓర్మికి మెచ్చు కోవాలి కదూ...'

నాకు చిర్రెత్తింది. 'శివా.. మీ సుకు మారాన్ని యిటీవల చూసేవూ?'

'లేదురా. గంటేళ్ళయింది ఎలా వుంటాడు! ఆ హిడింబి వాడిని మ్రింగివేసి వుంటుంది.!

'లేదురా వాడే దాన్ని మింగేసేడు. రోజూ మెత్తగా తంతాడు - రోజూ వో అరగంట, తప్పన్నా లేకపోయినా, పాఠ శాలలో పీరియడ్‌లా చింతకాయ పచ్చడి చేస్తాడు'

మా యెదురుగా యెదురింటాయన వొస్తు న్నాడు. అతడీ రోజుల్లో నాకు 'నమస్తే' చెప్పతాడు. నేను జాలిగా నమస్తే అందు కుంటా.

'అదేమిటండోయ్ పాలడబ్బాలా వుంది!'

'ఔను'

'ఇంతరాత్రి!'

'మా ఆవిడ సినీమాకు వెళ్ళింది మర్చి పోయిందనుకొంటా...'

మర్నాడుదయం మాఘమ్మంలో, నేను దంతధావన చేస్తూంటే, పొరుగింటాయన పైకెడుతున్నాడు. నాదగ్గరకు రాగానే-

'నమస్తే'

'నమస్తే...అన్నట్టు నిన్నరాత్రి... మీ ఫ్రెండట...నాకూ స్నేహితుడే...శివా నందం అగుపించేడు...'

'ఓహో హో...వాడా...కులాసాగా వున్నాడా...

'వాడికేం పూలరంగడిలా వున్నాడు'

'వాడు పరమ ఛాందసుడండోయ్! క్లాసులో మాంసాహారుల ప్రక్కకూచునే వాడు కాడు...వాసన కొడుతుందట... మేం వాడిని 'స్వామీ శివానందా' అని వుడికించేవాళ్ళం' ★

# తీసిపోని తెలివి

(22-వ పేజీ తరువాయి)

“ఊఁ.” అనేసి బల్ల సర్దుతూనే ఉంది లక్ష్మి. శర్మకి కుతూహలం ఎక్కువైంది

“ఐతే నీ పని బాగుంది కొన్న చీరలు పెట్టెలో పెట్టి పూజిస్తూ, కొత్తవాటకోసం పేచీపెడ్తావేం?” లక్ష్మి మాట్లాడలేదు. పెదవులపై సాక్షాత్కరించనున్న చిలిపి నవ్వును దాచేస్తోంది.

“నిజం చెప్పమంటారా ఎందుకు కట్టు కోవటంలేదో?”

“ఏమైనా రహస్య ముందా యేమిటీ కొంపతీసి?”

“రహస్యమే. ఇన్నాళ్ళు చెప్పడానికి భయపడ్డాను. కానీ, యివాళ్ల తమ ప్రతాపం తెలియవచ్చేసరికి యిక దాచడం అనవసర మనిపిస్తోంది.” అన్నది లక్ష్మి ఉపోద్ఘాతంగా. శర్మకి అంతుచిక్క లేదు విషయమేమిటో.

“ఇంతకీ దేవిగారి భావమేమిటో అవ గాహన కావటంలేదు.”

“దీపావళినాడు కొన్నారా ఆ చీర. అవ్వాళ్ళ అరుగుమీదనుంచుని పక్కనింటి వాళ్ళ రామం కాల్చే తూటాలను చూస్తు న్నాను. ఇంతలోకే రామం స్నేహితు డెవడో తూటావిసిరేసరికి నిప్పురవ్వలు చీరమీదపడి, కుచ్చెళ్ళలో పావుగజం మేర కాలిపోయింది. అప్పటినుంచీ మీకు చెప్ప డానికి దడుస్తూ, పెట్టెలో దాచాను. మీరు చేసిన ఘనకార్యం ముందు యిది ఏపాటి దని యివాళ్ళ చెప్పేశాను. అరే! ఎందు కంత ఆశ్చర్యపోతారు? మీ కంటే తెలివి గలపనేమీ నేను చెయ్యలేదులెండి”

ఆశ్చర్యంతో శర్మగుండె ఆగిపోయిం దేమో? ★

# రేడియో గింజలు

(23-వ పేజీ తరువాయి)

బుట్టకిందెట్టి డబ్బు లెక్కపెడుతూంది. చంకలో కుర్రాడు రేడియో పాటకి కళ్లె మెదుపుతున్నాడు. క్లార్కుకి అర్థం కాలేదు

'బియ్యం యిక్కడెందుకుంటాయ్?' అని గద్దించాడు.

'మరెక్కడుంటాయ్ ప్రతీవోడు యిదోటి నేర్చుకున్నాడు తిండి మీకే గాని మా కక్కరలేదా? ఏమో గింజలు రేడియో గింజలే తింటాం ఏం చేస్తాం?'

క్లార్కు విభ్రాంతుడయ్యాడు. అతని కేసో తట్టి, 'సరే. రెండు నిమిషాలోపిక పట్టు' అని చెప్పి తనలో తనే నవ్వుకొ న్నాడు

ఇంతలో సంగీతం ఆగింది. 'చెన్నపురి బజార్లో ఈనెల పదవతేదీనున్న ధర పచ్చి బియ్యం మొదటిరకం రెండింపీరియల మణుగుబస్తా సంచీతోసహా ముప్పయి నాలుగు రూపాయల నాలుగణాల నాలుగు పైసలు...' అని చదివేస్తోంది రేడియో. పల్లె పడుచు గ్రహించింది. 'ఇదా బాబూ! నే నింకా రేడియో గింజలంటే సరికొత్తబియ్య మనుకున్నాను. తిండి లేక చచ్చిపోయే కూలాటోళ్ళతోటా సరసాలు. ఆ చెప్పే వాడికేనా బుద్ధుండాలి. ఆడికి లేకపోతే సదువుకున్నాడికి నీకేనా వుండాలిగందా?' అంటూ వుగ్రరూపం దాల్చి వెళ్ళిపోయింది. రేడియో ధ్వనిలో క్లార్కుకి ఏమీ విని పించలేదు. రేడియో నిత్యం ఇలా చెబు తూనే వుంది. కాని ఆ పడుచు ఆకలిమంట లతో అన్న వాక్యాల్ని మాత్రం ప్రసారం చెయ్యలేకపోయింది. ★


చదవండి / తెనుగు మాస పత్రిక

జయభారత్



## సైకిళ్లు కొనండి



కొత్త సైకిళ్లను టోకు ధరలకు వాయిదాల పద్ధతి మీదకొనండి. సరి కొత్త సరకులు. 1952 ఏప్రిల్ 30 లోగా మీ ఆర్డరు యిచ్చి ఈ అపూర్వావకాశమును వినియో గించుకొనండి సైకిళ్లు ఈ తుది తగ్గింపు అవకాశమును పోగొట్టుకొన వదు. మొదట 25% చెల్లించి మిగతా సొమ్ము అయిదు నెలసరి వాయిదా లలో చెల్లించవలెను.

| | | | |
|---|---|---|---|
| హిండ్ | సైకిల్ | ...రు. | 155/- |
| ఇంగ్లిష్ | ,, | .. రు | 185/- |
| ఫిలిప్సు | ,, | .. రు | 235/ |
| హెర్క్యులెస్ | ,, | .. రు | 245/ |
| బి. ఎస్. ఏ | ,, | ...రు | 258/- |
| రాలీ | ,, | ...రు. | 365/ |

మీకు కావలసిన సైకిలుకు వెంటనే ఆర్డరివ్వండి. మీ పూర్తి అడ్రెసు, దగ్గరి రైల్వే స్టేషను వ్రాయండి కొత్త డన్‌లప్ టైర్లు ట్యూబులతో కొత్త సరుకులు గ్యారంటీ యివ్వ బడినవి షరతుల ప్రకారం వేగంగా డెలివరీ ఇవ్వబడుచు, రైల్వే రసీ దులు పంపబడుచున్నవి.

MIDLAND
TRADING Co. Ltd.,
P. Box 16605, Calcutta 4